పంద్రాగస్టు వేడుకలు

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను వాడవాడలా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- వందనం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పాఠశాలల్లో ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, మేయర్ అముద, కమిషనర్ అరుణ


పూతలపట్టు: పంచప్రాణ ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, నాయకులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు జాతీయ జెండాను ఎగురవేశారు. న్యాయమూర్తులు శాంతి, శ్రీదేవి, శ్రీనివాసమూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అముద జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను అందచేశారు. న్యాయవాదుల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు రాజేంద్రరెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ ఆనంద్‌యాదవ్ జెండా వందనం చేశారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు జెండా ఎగురవేయగా.. మాజీ మేయర్ కటారి హేమలత, నాయకులు రాజశేఖర్, సురేంద్రకుమార్, మాపాక్షి వెంకటేష్ పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్: నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఎంపీపీ గీతా, వైస్ ఎంపీపీ జయరాం, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి పాల్గొన్నారు. డీటీసీ కార్యాలయంలో నిరంజన్‌రెడ్డి త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. ఎంవీఐలు రాజేశ్వరరావు, వాసుదేవారెడ్డి, గాయత్రి పాల్గొన్నారు. తాళంబేడులో సర్పంచ్ అమర్‌నాథ్‌రెడ్డి స్వీట్లు పంచిపెట్టారు.

సమరయోధుల సేవలు మరవలేనివి

పూతలపట్టు: స్వాతంత్య్ర సమరయోధుల సేవలు మరవలేనివని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్‌బీకేలు, గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. అనంతరం అజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో నా భూమి–నా దేశం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మాజీ సైనికులను సన్మానించారు. ఎంపీడీఓ గౌరి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

బంగారుపాళెం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ అమరావతి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బెన్నురాజ్, ఎంఆర్‌సీ వద్ద ఎంఈఓ నాగేశ్వర్‌రావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజరావు, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ శిరీష, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, మార్కెట్ యార్డు కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, గిరిజన స్కూల్‌లో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ రమేష్‌బాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాజేంద్ర జెండా ఎగురవేశారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐరాల: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మోహన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ చిన్నారెడ్డి, పీహెచ్‌సీలో వైద్యాధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఈఓ కార్యాలయం వద్ద చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు జెండా వందనం చేశారు. కార్యక్రమంలో ఏసీ కస్తూరి, ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి పాల్గొన్నారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్, కాణిపాకం సచివాలయంలో సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు.

యాదమరి: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద హనుమంతు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సుమన్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఎంపీపీ సురేష్‌బాబు, హెచ్‌ఎం గిరిరాజ పాల్గొన్నారు.

తవణంపల్లె: మండలంలో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు భారతి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాం, తహసీల్దార్ గుణశేఖర్ రెడ్డి, ఎస్ఐ సుధాకర్ రెడ్డి, వైద్యాధికారులు ప్రియాంక, మోహన్‌వేలు, వినయ్‌కుమార్, ఎంఈఓలు హేమలత, త్యాగరాజులు రెడ్డి తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.

గుడిపాల: తహసీల్దార్ కార్యాలయం వద్ద బాబురాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి, సింగల్ విండో కార్యాలంలో చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, నరహరిపేట జెడ్పీ స్కూల్‌లో హెచ్‌ఎం ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, సర్పంచ్‌లు రజనీకాంత్, జనార్ధన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.


బంగారుపాళెం: దేశనాయకుల వేషధారణలో చిన్నారులు


బంగారుపాళెంలో జాతీయ జెండాతో మానవ హారం


ఐరాలలో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ సుశీలమ్మ


కాణిపాకంలో ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసుల సెల్యూట్


యాదమరిలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి


యాదమరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల ర్యాలీ


కాశిరాళ్ల ఉన్నత పాఠశాలలో..


తవణంపల్లె ఎంపీడీఓ కార్యాలయంలో..


జెండా వందనం చేస్తున్న కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు


గుడిపాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్డీఓ రేణుక

రూ.549 కోట్ల బ్యాంకు లింకేజీ


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ షణ్మోషన్

చిత్తూరు కలెక్టరేట్: పోలీస్ పరేడ్ మైదానంలో మంగళవారం స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా జిల్లాలోని పంచాయతీల్లో నగదు రహిత ఆధారిత చెల్లింపుల బ్యానర్‌ను ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ షణ్మోహన్ ఆవిష్కరించారు. డీఆర్‌డీఏ, మెప్మా పరిధిలో 47,109 మంది లబ్ధిదారులకు రూ.549 కోట్ల బ్యాంకు లింకేజీ, శ్రీనిధి మెగా చెక్కును అందజేశారు. విభిన్నప్రతిభావంతులశాఖ పరిధిలో 23 మందికి రూ.1.24 లక్షల విలువ చేసే పరికరాలను అందజేశారు. వివిధ శాఖల పరిధిలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి ఉషశ్రీచరణ్ పరిశీలించారు. జేసీ శ్రీనివాసులు, డీఆర్‌ఓ రాజశేఖర్, డీఆర్‌డీఏ పీడీ తులసి, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, ఏడీ శ్రీనివాస్, డీడీ పద్మజ, కమిషనర్ అరుణ, డీపీఓ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా చిత్తూరమ్మ జాతర

చిత్తూరు రూరల్: నగరంలోని పెద్ద హరిజనవాడలో మంగళవారం చిత్తూరమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఉదయం విశేష పూజలు జరిగాయి. అనంతరం పలు రకాల పుష్పాలతో అలంకరించిన హంస వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద అమ్మవారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

అమరవీరుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

ఐరాల: అమరవీరుల త్యాగ ఫలితమే స్వేచ్ఛ, స్వాతంత్య్రమని, సమరయోధుల త్యాగాలను నేటి తరానికి వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి అన్నారు. మంగళవారం పుత్రమద్ది పంచాయతీ కార్యాలయం ఆవరణలో నా భూమి–నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచప్రాణ ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటారు. పంచాయతీ పరిధిలోని మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు.

నేడు సరకల్లులో గడప గడపకు..

తవణంపల్లె: మండలంలోని సరకల్లు పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని ఎంపీపీ గీతారెడ్డి, ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్ తెలిపారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు విజయవంతం చేయాలని కోరారు.